అసత్యంతో సాధించిన
విజయం కంటే..
సత్యంతో సాధించిన
పరాజయమే మేలు
- మహాత్మా గాంధీ

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 చిత్తూరు సంచిక : 233 శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఫిబ్రవరి 18-22 వరకు బ్రెజిల్ అధ్యక్షుడు భారత్ పర్యటన

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

బ్రెజిల్ అధ్యక్షుడు లులా డ సిల్వా భారతలో పర్యటించనున్నారు. ఈయన పర్యటన ఫిబ్రవరి 18-22 వరకు ఉంటుంది. దేశరాజధాని ఢిల్లీలో ఫిబ్రవరి 19-20 వరకు 2వ ఎఐ సమ్మిట్ జరగనుంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు బ్రెజిల్ అధ్యక్షుడు లూలా భారత్ పర్యటన ఉండనుందని విదేశాంగ మంత్రిత్వశాఖ గురువారం వెల్లడించింది. ప్రధాని నరేంద్ర మోడీ

- మిగతా 2లో..



## నిన్న 'అథెంటికేషన్', ఈ రోజు 'ప్రివిలేజ్'...

- మీడియాపై రాహుల్ గాంధీ అసహనం
- మీడియా ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ
- ప్రివిలేజ్ మోషన్ గురించి ప్రశ్నించడంతో అసహనానికి గురి
- 'ప్రివిలేజ్' అన్నది ఈరోజు మీ కోడ్ వర్డా అంటూ ఘాటు వ్యాఖ్య
- నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, వృత్తి గౌరవాన్ని కాపాడాలని మీడియాకు సూచన
- ప్రభుత్వంపై చేసిన విమర్శల నేపథ్యంలో రాహుల్‌పై చర్యలకు బీజేపీ యోచన



3లో



## శాసనసభకు వెళ్లం... మండలిలో గొంతు వినిపిస్తాం

### - వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో జగన్

అమరావతి - సూర్య వాస్తవం

శాసనసభలో వైసిపి గొంతు వినిపించకూడదని ప్రభుత్వం కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శాసనసభ, మండలి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీకి వెళ్లకూడదని నిర్ణయించినట్లు చెప్పారు. అదే సమయంలో మండలిలో గొంతు వినిపిస్తామని అన్నారు. వైసిపి గొంతు నొక్కేందుకే అసెంబ్లీలో ప్రతిపక్షహోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తే శాసనసభాపక్షనేతగా సమాన సమయం ఇవ్వాల్సి ఉంటుందని అది ఇష్టంలేకే గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. మండలిలో వైసిపి సభ్యులు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపాలని, నిలదీయాలని, ఎటువంటి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అన్నారు. లడ్డూ ప్రసాదం విషయంలో చంద్రబాబు ఒకఅబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టారని, నిరంతరం బురద జల్లుతూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. చంద్రబాబు

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# అదనపు నిధులు తీసుకురండి

## కేంద్ర ప్రాయోజిత పథకాల పై సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి - సూర్య వాస్తవం

కొత్త ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి పూర్తిస్థాయిలోనిధులు తీసుకురావడంతో పాటు, అదనపు నిధులను సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గురువారం సాయంత్రం ఆయన సిఎస్ఎస్ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'రేర్ ఎర్త్' కారిడార్తో సహా పలు పథకాలకు అదనపు నిధులు వచ్చేలా చూడాలని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రకటించిన వాటిలో మరిన్ని పథకాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత పాలకులు కేంద్రం ఇచ్చే నిధులు ఖర్చుచేయకుండా పథకాలను

- మిగతా 2లో..



## ఉపాధి చట్టాన్ని రక్షించుకుందాం

### - వైఎస్ఆర్ విగ్రహం ఆవిష్కరణలో వైఎస్ షర్మిల

నెల్లూరు - సూర్య వాస్తవం

కాంగ్రెస్, కమ్యూనిస్టుల పాలనలో యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ పోరాట యాత్రలో భాగంగా మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో షర్మిల అధ్యక్షతన, డిసిసి అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరిగింది. ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి

- మిగతా 2లో..

# పదేళ్లు నేనే సీఎం.. నాకు పోటీ లేదు

- ఢిల్లీలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- వచ్చే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానన్న రేవంత్ రెడ్డి
- ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చివరి దశకు చేరిందని వెల్లడి
- కిషన్ రెడ్డి కోరితే సీబీఐ విచారణకు సిద్ధమని ప్రకటన
- కేసీఆర్‌ను జైల్లో పెట్టాల్సిన అవసరం లేదన్న సీఎం
- జూబ్లీహిల్స్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని కీలక ప్రకటన

హైదరబాద్ - సూర్యవాస్తవం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

### ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణకు సిద్ధం

రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చివరి దశకు చేరుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కేసులో తాము పూర్తిగా ఆధారాల ప్రకారమే ముందుకు వెళుతున్నామని

- మిగతా 2లో..



## తిరుపతి లడ్డూ నెయ్యి చంద్రబాబుపై భూమన ఆరోపణలు

- తిరుపతి లడ్డూ నెయ్యి సరఫరాపై సీఎం చంద్రబాబును ప్రశ్నించిన భూమన
- గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా చేసిందని వెల్లడి ఇప్పుడు అదే సంస్థ రూ. 658కి సరఫరా చేయడంపై తీవ్ర ఆరోపణలు
- ధరల వ్యత్యాసం, నాణ్యతపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్

2లో

## ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

- అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తామన్న మంత్రి లోకేశ్
- కేంద్ర ప్రభుత్వ 'సాస్కీ' పథకం ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నాలు
- నాలుగు క్యాంపస్‌ల శాశ్వత భవనాలకు అవసరమైన నిధుల వివరాలు వెల్లడి
- పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తామని హామీ

2లో

## ఫిబ్రవరి 18-22 వరకు
# బ్రెజిల్ అధ్యక్షుడు భారత్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)
ఆహ్వానం మేరకు లూలా భారత్‌ను సందర్శించనున్నారని విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తాజాగా వెల్లడించారు. అలాగే ఈ పర్యటన సందర్భంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోడీ, బ్రెజిల్ అధ్యక్షుడు చర్చించుకోనున్నారు.

# అదనపు నిధులు తీసుకురండి

(మొదటిపేజీ తరువాయి)
నిర్వీర్యం చేశారని, వినియోగ ధృవీకరణ పత్రాలు కూడా ఇవ్వకుండా అలసత్వం ప్రదర్శించారని అన్నారు. విలువైన ఖనిజాలకు సంబంధించి పరిశ్రమలు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలన్నారు. ఈస్ట్‌కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులోనూ తీరప్రాంతంలో ఉన్న మూలపేట నుండి కృష్ణపట్నం వరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కంటేయినర్ మ్యానుఫ్యాక్చరింగ్, మెగా టెక్స్టైల్ పార్కు, పల్నాడు ప్రాంతంలో స్పోర్ట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్బు తిరుపతిలో ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలని సూచించారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్లో భాగంగా అమరావతిలో ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలన్నారు. హెల్త్ సిటీలో బయోడిజైన్, మెడ్ టెక్ పార్క్, బయో ఫార్మా వంటివి వస్తున్నాయని, వాటికి కూడా నిధులు సమీకరించాలని సూచించారు. కేంద్రం మంజూరు చేసిన వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను వినియోగించుకొని మరిన్ని ఇ-బస్సులు సాధించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పదేళ్లు నేనే సీఎం.. నాకు పోటీ లేదు

(మొదటిపేజీ తరువాయి)
స్పష్టం చేశారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరితే సీబీఐ విచారణ జరిపించేందుకు కూడా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ మేరకు కేంద్రానికి లేఖ రాస్తామని సవాల్ విసిరారు. ఇటీవలే ఈ కేసులో సిట్ అధికారులు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులను విచారించిన నేపథ్యంలో సీఎం వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**కేసీఆర్‌పై వ్యాఖ్యలు**

బీఆర్ఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, తనను విమర్శించిన వారికే తాను సమాధానం ఇస్తున్నానని, ఎవరిపైనా వ్యక్తిగత కక్ష సాధించడం లేదని అన్నారు. "కేసీఆర్‌ను జైల్లో పెట్టాలనుకుంటే ఎప్పుడో పెట్టేవాడిని. కానీ, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమై స్వీయ శిక్ష విధించుకున్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో వేయాల్సిన అవసరం నాకు లేదు" అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నప్పటికీ కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ఆయన ప్రశ్నించారు.

**సింగరేణి, కాళేశ్వరం అంశాలు**

సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వివాదంపై రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూర్తి వివరాలతో చర్చిస్తామని సీఎం తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.

**రాజకీయ వ్యూహాలు, భవిష్యత్ ప్రణాళికలు**

2029లో దేశవ్యాప్తంగా 'జమిలి' ఎన్నికలు జరుగుతాయని రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, జూబ్లీహిల్స్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎన్టీఆర్ జాతీయ నాయకుడని, ఆయనకు సరిహద్దులు లేవని కొనియాడారు. ఈ ప్రకటనను రాజకీయ వర్గాలు వ్యూహాత్మక ఎత్తుగడగా విశ్లేషిస్తున్నాయి.

# ఉపాధి చట్టాన్ని రక్షించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)
కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ పేద ప్రజల జీవనోపాధి రాజ్యాంగబద్ధమైన పని చేసే హక్కును బిజెపి ప్రభుత్వం కాలరాసిందన్నారు. న్యాయమైన వేతనాలు పొందే హక్కుపై దాడి జరిగిందని, అది పంచాయతీరాజ్ పై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై దాడిగా అభివర్ణించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. కేంద్రం పెత్తనం కోసమే ఈ చట్టానికి పేరు మార్చారని వివరించారు. కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి చట్టం వల్ల నిరుద్యోగ వలసలు తగ్గాయని, మహిళల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి గణేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉడత వెంకటరావు యాదవ్, జిల్లా ఇన్‌ఛార్జ్ ఎం.గోపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసరెడ్డి, డాక్టర్ యశోదర తదితరులు పాల్గొన్నారు.

# మండలిలో గొంతు వినిపిస్తాం

(మొదటిపేజీ తరువాయి)
హయంలో ట్యాంకర్ల ద్వారా సరఫరా అయిన నెయ్యిని తిరిస్కరిస్తే అది మరలా తిరిగి తిరుమలకు చేరిందన్నారు. సిట్ ఛార్జిషీటులో ఈ అంశాన్ని పేర్కొన్నారని, దీనిపై సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పాలనంతా స్కాముల మయమని తెలిపారు. విశాఖలో రూ.5 వేల కోట్ల భూమిని చంద్రబాబు తన బంధువులకు కట్టబెట్టారని, గతంలో ఏనాడూ రాష్ట్ర:లో అలా జరగలేదని తెలిపారు. వీటన్నిటినీ మండలిలో నిలదీయాలని తెలిపారు. ఈ విషయంలో సభ్యులు సబ్జెక్టులవారీగా పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఏ అంశంపై మాట్లాడినా తగిన ఆధారాలు సాక్ష్యాలు చూపించి మాట్లాడాలని అప్పుడే గొంతు బలంగా వినబడుతుందని అన్నారు. లడ్డూ వ్యవహారాన్ని ప్రశ్నించడాన్ని చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. దీంతో నాయకుల ఇళ్లపై దాడులు చేయిస్తున్నారని అన్నారు.

# తిరుపతి లడ్డూ నెయ్యి చంద్రబాబుపై భూమన ఆరోపణలు

- తిరుపతి లడ్డూ నెయ్యి సరఫరాపై సీఎం చంద్రబాబును ప్రశ్నించిన భూమన
- గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా చేసిందని వెల్లడి ఇప్పుడు అదే సంస్థ రూ. 658కి సరఫరా చేయడంపై తీవ్ర ఆరోపణలు
- ధరల వ్యత్యాసం, నాణ్యతపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్

**తిరుపతి – సూర్యవాస్తవం**



తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యి ధర, నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. గతంలో 2014-19 మధ్య చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్ తయారీ యూనిట్ అయిన ఇందాపూర్ ఫుడ్స్ అండ్ డెయిరీ ప్రొడక్ట్స్.. టీటీడీకి కేజీ నెయ్యిని రూ. 278 నుంచి రూ. 306 ధరలకే సరఫరా చేసిందని భూమన గుర్తుచేశారు. రూ. 300 లోపు నాణ్యమైన నెయ్యి ఎలా వస్తుందని ఇప్పుడు ప్రశ్నిస్తున్న చంద్రబాబు, ఆనాడు సరఫరా చేసిన నెయ్యి నాణ్యతపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశ్చర్యకరంగా, ఎన్డీయే అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే యూనిట్ సరఫరాదారుగా వచ్చి, ఇప్పుడు కేజీ నెయ్యిని ఏకంగా రూ. 658కి సరఫరా చేస్తోందని భూమన ఆరోపించారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత హెరిటేజ్ తయారీ యూనిట్, కర్ణాటకకు చెందిన మరో సంస్థతో కలిసి టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తోందని తెలిపారు. గతంలో రూ. 278కి సరఫరా చేసినప్పుడు నాణ్యమైనదిగా భావించి, ఇప్పుడు ధరను రూ. 658కి ఎలా పెంచారని.. దీని వెనుక ఏదైనా వ్యాపార ఒప్పందం ఉందా అని సీఎం సమాధానం చెప్పాలని భూమన నిలదీశారు. గతంలో చంద్రబాబు హయాంలో ఈ రెండు యూనిట్లు 40 లక్షల కేజీలకు పైగా నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని, దీనిపై ఆయన వివరణ ఇవ్వాలని భూమన డిమాండ్ చేశారు.

# ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

- అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తామన్న మంత్రి లోకేశ్
- కేంద్ర ప్రభుత్వ 'సాస్కీ' పథకం ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నాలు
- నాలుగు క్యాంపస్‌ల శాశ్వత భవనాలకు అవసరమైన నిధుల వివరాలు వెల్లడి
- పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తామని హామీ
- విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి



**అమరావతి– సూర్యవాస్తవం**

రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ) క్యాంపస్‌లలో పూర్తిస్థాయి, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. శాసనసభలో దీనిపై మాట్లాడిన ఆయన, ఈ క్యాంపస్‌ల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

నిధుల కోసం ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రితో చర్చలు జరిపామని లోకేశ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'సాస్కీ' పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్‌లు) సిద్ధం చేస్తున్నామని, తద్వారా కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న నాలుగు క్యాంపస్‌లకు అవసరమైన నిధుల వివరాలను మంత్రి సభకు తెలియజేశారు. నూజివీడు క్యాంపస్‌లో పనులు పూర్తి చేయడానికి రూ.60 కోట్లు, అరకు వ్యాలీలో నిర్మాణాలకు రూ.40 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. అదేవిధంగా, ఒంగోలు క్యాంపస్‌కు రెండు దశల్లో కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పనులు పూర్తి చేయడానికి రూ.300 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శాశ్వత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలో తాత్కాలిక అకాడమీల కోసం వేర్వేరు జిల్లాలకు వెళ్లాల్సి వస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే విద్యార్థులు అక్కడే తమ కోర్సును పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని లోకేశ్ స్పష్టం చేశారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి, శాశ్వత సౌకర్యాలను ఏర్పాటు చేసి, విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇదే సమయంలో, పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేసే అవకాశంపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి, తగిన పరిశీలన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన సభకు హామీ ఇచ్చారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికుల గర్జన

- సీఐటీయూ దేశవ్యాప్త సమ్మె ఘనవిజయం భారీ ర్యాలీ, మానవహారం


**గుత్తి– సూర్యవాస్తవం**




గుత్తిలో సీఐటీయూ దేశవ్యాప్త సమ్మె ఘనవిజయం భారీ ర్యా లీ,మా నవహారం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలపై కార్మికుల గర్జన దేశవ్యాప్తం గా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన స మ్మెకు గుత్తి పట్టణంలో విశేష స్పందన లభించింది.సీఐటీ యూ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ సమ్మెలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు,కార్మి కులు పెద్ద ఎత్తున పాల్గొని ని రసన వ్యక్తం చేశారు.సమ్మె సందర్భంగా గుత్తి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన కా ర్మికులు గాంధీ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేసి కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా నినాదాలు చేశారు.కా ర్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, మున్సిపల్ కార్మి కులు, ఆశా వర్కర్లు,మెప్మా సిబ్బంది,వ్య వసాయ కార్మిక సంఘం ప్రతి నిధులు, సివిల్ సప్లై హమాలీ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సి.రమేష్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులు సాధించుకు న్న హక్కులను హరించే విధం గా ఉన్నా యని విమర్శించారు. ఆ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, పని గంటలను తగ్గించాలని,ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలను పరిష్కరించాల ని,విధుల్లో మరణించిన లేదా అనారో గ్యంతో బాధపడుతు న్న కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రతతో పాటు వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.అదన పు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులర్ కార్మి కులకు బకాయి ఉన్న సరెండ ర్ లీవ్‌ను తక్షణమే చెల్లించాల ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్,మల్లికా ర్జున, రేణుక, రామాంజ నేయు లు,సూరి ,మురళి, రాజా, మహేష్, కళ్యాణి, పార్వతి,శోభ,వ న్నూరమ్మ, రాజ్యలక్ష్మి,ఉరిమి లా,అశోక్,నవీన్ యాదవ్, చంద్ర, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## చర్చపై వెనుకడుగు ఎందుకు



వివాదాస్పద అంశాలు తలెత్తినప్పుడు కూలంకషంగా చర్చించడానికి పార్లమెంట్ సరైన వేదిక కావాలని రాజనీతిజ్ఞులు అభిప్రాయపడుతుంటారు. కానీ ప్రస్తుతం అలాంటి వాతావరణం పార్లమెంట్ సమావేశాల్లో కనిపించడం లేదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రధాని మోడీ ప్రసంగం లేకుండానే ఫిబ్రవరి 5న ఆమోదం పొందడం పార్లమెంట్ చరిత్రలో అనూహ్య ఘట్టం. దాదాపు 22 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోడీ ప్రసంగించకుండానే సభ వాయిదా పడడానికి సంబంధించి ప్రధాని మోడీ కొద్ది క్షణాల్లో ప్రసంగిస్తారనగా, కాంగ్రెస్ ఎంపిలు కొందరు ప్రధాని కుర్చీని చుట్టుముట్టి "అనూహ్యమైన చర్యలు" లేదా భౌతికదాడి చేసే అవకాశం ఉందనే కచ్చితమైన సమాచారం తనకు ఉందని స్పీకర్ ఓం బిర్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. సభలో గందరగోళం మధ్య ప్రధాని గౌరవానికి, భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉందని, సభా మర్యాదలు దెబ్బతినకుండా ఉండేందుకు స్పీకర్ బిర్లానే ప్రధాని మోడీని సభకు రావద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాక సభలో ప్రధానికి హాని తలపెట్టే సూచనలు పరోక్షంగా కనిపించడంతో తానే ప్రధానిని రావద్దని ముందుగా హెచ్చరించానని స్పీకర్ బిర్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ భద్రతకు సంబంధించిన అంశాలు విపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ప్రస్తావించడం సభలో గందరగోళం సృష్టించింది. స్పీకర్ బిర్లా రాహుల్ గాంధీని తరువాత మాట్లాడ్డానికి ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. మరునాడు సభలో ప్రధాని మోడీ ఉంటే తాము రాహుల్ గాంధీ ప్రస్తావించిన అంశాలపై ప్రశ్నలు అడిగి ఉండేవారమని, దీనికి భయపడే ప్రధాని మోడీ సభకు రాలేదని విపక్షాలు ఆరోపించాయి. ప్రధానిని సభకు రావద్దని కోరడం ద్వారా సభా గౌరవాన్ని, నాయకుడి భద్రతను స్పీకర్ కాపాడారని బిజెపి నేతలు సమర్ధించుకున్నారు. లోక్‌సభ విపక్ష నాయకుడ్ని సభలో మాట్లాడనీయకపోవడం, మరోవైపు ప్రధాని మోడీ ప్రసంగించడానికి సభకు రానీయకపోవడం ఈ రెండూ పార్లమెంటరీ ప్రమాణాలకు వ్యతిరేకమైనవే. అంతేకాకుండా ప్రజాస్వామ్య జవాబుదారీతనానికి తిలోదకాలిచ్చినట్టే అవుతుంది. చర్చసమాధానం పార్లమెంట్ వ్యవస్థలో తప్పనిసరి. దీని ద్వారా కార్యనిర్వాహకవర్గం పార్లమెంట్‌కు జవాబుదారీ అవుతుంది. ప్రధాని కుర్చీ వద్ద అనూహ్యమైన సంఘటనలు జరుగుతాయని విశ్వసనీయమైన సమాచారం అందిందని అందుకే ప్రధానిని రావద్దని తాను విజ్ఞప్తి చేసినని చెప్పడం ఆక్షేపణీయమవుతోంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలపై ప్రధాని సమాధానంతోనే తీర్మానం కావలసి ఉందని పార్లమెంటరీ నిబంధనలు చెబుతున్నాయని, ఒకవేళ ప్రధాని ప్రసంగం లేకుండా చర్చలు ముగించాలని సభ నిర్ణయిస్తే ఆమేరకు ప్రత్యేక తీర్మానం సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందవలసి ఉంటుందని నిబంధనలను ఆయన గుర్తు చేశారు. నరవణె పుస్తకం ముద్రణ అయిందా లేదా అన్నది ఇక్కడ ముఖ్యం కాదు. ఆ పుస్తకంలోని వివాదాస్పద అంశాలపై స్పీకర్ ముందు ప్రామాణీకరించాలని రాహుల్ సిద్ధపడ్డారు. అలాంటప్పుడు తప్పనిసరిగా రాహుల్‌ను సభలో చర్చకు అవకాశం ఇవ్వాల్సి ఉంది. ఆ పుస్తకంలో దేశ భద్రతకు సంబంధించిన తీవ్రమైన అంశాలు ప్రస్తావించి ఉన్నాయి. దీనిపై సభ్యులను చర్చించడానికి ఒప్పుకోకపోవడం జవాబుదారీ నుండి బాధ్యతను తప్పించుకోవడమే అవుతుంది. పార్లమెంట్ బయట రాహుల్ నరవణె పుస్తకం లోని వివాదాస్పద అంశాలను బయటపెట్టారు. అవి వాస్తవాలైతే కీలకమైన చర్చలకు అవకాశం ఇవ్వకుండా జవాబుదారీ కాకుండా రాజకీయ పెత్తనం ద్వారా తప్పించుకుందని స్పష్టమవుతుంది. దీనిపై సమగ్రంగా చర్చలు చేపట్టిన తరువాత ప్రధాని సమాధానంతో ముగింపు పలికితే రాహుల్ కానీ, విపక్షాలు కానీ నరవణె పుస్తకం లోని అంశాలుపై లేవదీసిన వాదనలు తప్పని నిరూపించడానికి ఒక సువర్ణావకాశం అయ్యేది. దీనికి భిన్నంగా మోడీ సమాధానం దాటవేయడం ద్వారా తన విమర్శకుల ఆరోపణలు నిజమేనన్న అపోహలు నిరూపించుకున్నట్టు అభిప్రాయం కలుగుతుంది. కీలకమైన ఇలాంటి అంశాలపై చర్చలు లేకుండా తప్పించుకోవడం పాలక వర్గాల్లో ప్రజాదరణ తగ్గుతుందనే భయం ఒక కారణం కాగా, పార్లమెంట్‌కు జవాబుదారీతనం లేని ధోరణిని సూచిస్తుంది. దీనివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఈ నమ్మకం సన్నగిల్లే పరిస్థితి ఏర్పడుతుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచుగా అంతరాయం కలుగుతుండడం పరిపాటిగా వస్తోంది. సభలో తమను మాట్లాడనీయడం లేదని లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు విపక్షాలు నోటీసులు ఇచ్చినట్టు త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీని స్పీకర్ ప్రసంగించడానికి అనుమతించలేదని, కాంగ్రెస్ ఎంపిలు, మహిళా నేతలను కించపరిచేలా విమర్శించిన బిజెపి ఎంపి నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అందుకే ఈ అవిశ్వాస తీర్మానం తీసుకొస్తున్నట్టు తెలుస్తోంది. ఈ తీర్మానం తీసుకు రావాలంటే కనీసం వందమంది ఎంపిల సంతకాలు అవసరం. విపక్షాలు ఆ సంతకాల సేకరణలో నిమగ్న మైనట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ సమావేశం కూడా అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకుందని ఆయా వర్గాలు చెబుతున్నాయి.

# ఏపీ పరిస్థితి ఇంత దారుణమా...

**గుంటూరు – సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అయితే ఇంతలో కేంద్రం పార్లమెంట్‌లో పెట్టిన ఓ నివేదిక ఇక్కడ రాజకీయ చిచ్చు రేపింది. ఆంధ్రప్రదేశ్‌లోని రైతు అప్పుల ఊబిలో ఉన్నాడని చెప్పిన రిపోర్టు సంచలనంగా మారుతోంది. అయితే దీన్ని అధికార ప్రతిపక్షాలు ఇరువురు కూడా బురద చల్లేలా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. దేశానికి వెన్నెముక రైతు అని గర్వంగా చెప్పుకునే రైతు అప్పుల భారతంతో కుంగిపోతున్నాడని పార్లమెంట్‌లో కేంద్రం కీలక నివేదిక బయటపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని రైతు కుటుంబాలు దేశంలోనే అత్యధిక అప్పుల భారంతో ఉన్నాయనేది చేదు నిజం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాలు చూస్తుంటే ఏపీలో రైతు దీనస్థితి ఏంటో కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. ఫిబ్రవరి 10న లోక్‌సభలో ఏపీ రైతు అప్పులపై ఒక కీలక చర్చ జరిగింది. దీనిపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లిఖిత పూర్వక సమా ధానం ఇచ్చారు. ఈ ప్రకటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఎంతటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారో దేశానికి స్పష్టమైంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న రైతులతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ రైతుల అప్పులే అత్యధికంగా ఉన్నట్టు తేలింది. మంత్రి శివరాజ్ సింగ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం జులై 2018–జూన్ 2019 మధ్య కాలానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోని ఒక సగటు రైతు కుటుంబం అప్పు 2,35, 554 రూపాయలుగా ఉంది. ఇది కేవలం ఒక అంచనా మాత్రమే కాదు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన వాస్తవం. అంటే మన రాష్ట్రంలో ఒక సాధారణ రైతు కుటుంబం సుమారు రెండు లక్షల ముప్పై ఐదు వేల రూపాయల అప్పుతో కాలం వెళ్లదీస్తోంది. పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రం తెలంగాణతో పోల్చి చూసినా ఏపీ పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. తెలంగాణలో ఒక రైతు కుటుంబం సగటు అప్పు 1,52, 113రూపాయలుగా ఉంది. అంటే ఏపీ కంటే ఇది




చాలా తక్కువ. భారత్‌లో మొత్తం మీద ఒక రైతు కుటుంబం సగటు అప్పు కేవలం 74, 121 రూపాయలు మాత్రమే. జాతీయ సగటు 74వేలు ఉంటే ఏపీలో అది 2.35 లక్షలకు చేరడం ఆందోళనకరంగా ఉంది. దేశ సగటు కంటే ఏపీలో రైతులు దాదాపు మూడు రెట్లు ఎక్కువ అప్పుల్లో ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రి ప్రకటన ద్వారా అప్పుల భారం అయితే తెలిసింది కానీ, సామాన్యంగా రైతుకు ఈ తిప్పలు ఎందుకు వస్తాయో అందరికి తెలిసిందే. పెట్టుబడి పెరగడం, గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రకృతి వైపరిత్యాలు వంటి ఎన్నో కారణాలు రైతును అప్పుల వైపు నెడుతున్నాయి. ఒక్కో రైతు కుటుంబంపై ఇంత భారీ స్థాయిలో అప్పు ఉండటం అనేది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. పార్లమెంట్ సాక్షిగా బయటపడిన ఈ లెక్కలు ఇటు టీడీపీపై వైసీపీ దుమ్మెత్తి పోస్తుంటే, వారి హయాంలోనే ఇలాంటి లెక్కలు వెలుగు చూశాయని అప్పటి ప్రభుత్వం చేతకానితనం వల్లే ఇదంతా జరిగిందని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తానికి ఈ కేంద్ర విడుదల చేసిన లెక్కలను ఇరు వర్గాలు వాడుకుంటున్నారు.

# వైసీపీ మౌనం - వ్యూహమా? వైఫల్యమా

**విజయవాడ – సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడానికి సమయం దగ్గరపడుతుండటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మార్చి 9 నాటికి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. ఈ తరుణంలో ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పా అనుసరిస్తున్న మౌనం, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది. ఎన్నికలకు సిద్ధమవుతున్న దాఖలాలు కనిపించకపోవడంతో, గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించినట్లే.. ఇప్పుడు కూడా అదే బాటలో నడుస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ సూచనలు రాగానే అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకంపై పార్టీలు కసరత్తు చేస్తాయి. కానీ వైసీపీలో ప్రస్తుతం అటువంటి సందడి ఎక్కడా కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత క్యాడర్‌ను తిరిగి సమీకరించడంలో నాయకత్వం కొంత తడబడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో అధికార కూటమి దూకుడుగా ఉండటం, పోలీసులు , అధికార యంత్రాంగంపై తమకు నమ్మకం లేదని గతంలోనే పార్టీ ప్రకటించినందున , పోటీకి దూరంగా ఉండటమే మేలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఎన్నికలను బహిష్కరిస్తే పరువు దక్కుతుందనేది ఒక వాదన అయితే, అది పార్టీ మనుగడకే ముప్పు అనే సంకేతాలు క్షేత్రస్థాయి నుంచి అందుతున్నాయి. స్థానిక ఎన్నికలు అంటే కేవలం పార్టీ గెలుపోటములే కాదు, గ్రామాల్లో నాయకులు తమ ఉనికిని కాపాడుకునే అవకాశం. ఒకవేళ పార్టీ పోటీ చేయకపోతే, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా అనాథలయ్యే ప్రమాదం ఉంది. పోటీలో లేకపోతే క్యాడర్ నిరుత్సాహపడి, తమ రాజకీయ భవిష్యత్తు కోసం అధికార కూటమి వైపు లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూసే అవకాశం ఉంది. రాజకీయాల్లో మైదానం వదిలి వెళ్లడం ఎప్పుడూ సరైన సంకేతం కాదు. 2024 ఎన్నికల తర్వాత వైసీపీ గ్రాఫ్ తగ్గుతూ వస్తోందని ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్న తరుణంలో, స్థానిక ఎన్నికల నుంచి తప్పుకోవడం ఆ ప్రచారానికి బలం చేకూర్చినట్లు అవుతుంది. ఎన్నికల్లో ఓడినా పోరాడామనే ముద్ర ఉంటే భవిష్యత్తుపై ఆశ ఉంటుంది, కానీ పోటీనే చేయకపోతే పార్టీ బలహీనపడిందనే ముద్ర శాశ్వతంగా






పడిపోయే ప్రమాదం ఉంది. ఇది పార్టీ నుంచి వలసలను ప్రోత్సహించడమే కాకుండా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ యంత్రాంగాన్ని దెబ్బతీస్తుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్‌లో వ్యక్తమవుతోంది. వైసీపీ నాయకత్వం ఈ ప్రచారాన్ని ఖండించి, కేడర్‌లో ధైర్యం నింపాల్సిన అవసరం ఉంది. అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూనే, ప్రజాక్షేత్రంలో పోరాటం చేయడం ద్వారానే కోల్పోయిన వైభవాన్ని తిరిగి తెచ్చుకోవచ్చు. పరీక్షల లోపే ఎన్నికలు పూర్తి చేయాలనే ప్రభుత్వ ఆలోచనకు తగ్గట్టుగా, పార్టీ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. లేనిప క్షంలో, ఈ స్థానిక ఎన్నికలు వైసీపీ ఉనికికి పెద్ద పరీక్షగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

**ఎమ్మెల్సీ ఎన్నికలు బాయ్ కాట్**

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీ కాలం మార్చి 17తో, గ్రామ పంచాయతీల గడువు ఏప్రిల్ 2తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మార్చిలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేశాయి. సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ సంకేతాలు రాగానే పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకంతో సందడి నెలకొంటుంది. కానీ, వైసీపీ క్యాంపులో కనిపిస్తున్న నిశ్శబ్దం పలు అనుమానాలకు తావిస్తోందిగతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ బహిష్కరించిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు స్థానిక ఎన్నికల విషయంలోనూ పార్టీ నాయకత్వం అదే ఆలోచనలో ఉందన్న ప్రచారం సాగుతోంది. ఇందుకు అనేక కారణాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పోలీసులు, అధికార యంత్రాంగం అధికార కూటమికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వరని వైసీపీ ఆరోపిస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇంకా కోలుకోలేదు. ఆర్థికంగా, సామాజికంగా దాడులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎన్నికల బరిలోకి దిగడం సాహసమేనని కొందరు భావిస్తున్నారు. ఓడిపోతే వచ్చే పరాభవం కంటే, వ్యవస్థలపై నిరసనగా పోటీకి దూరంగా ఉన్నామని చెప్పడం ద్వారా పార్టీ పరువు కాపాడుకోవచ్చనేది కొందరి వాదన. రాజకీయాల్లో 'మైదానం వదిలి వెళ్లడం' అంటే ప్రత్యర్థికి వాకోవర్ ఇవ్వడమే. స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కావు, అవి పార్టీ గ్రామస్థాయి ఉనికిని చాటుకునే అవకాశం కల్పిస్తాయి. పార్టీ పోటీ చేయకపోతే దశాబ్దాలుగా జెండా మోసిన కార్యకర్తలు రాజకీయంగా అనాథలవుతారు. తమ ఉనికి కోసం వారు అధికార కూటమి వైపు లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూసే ప్రమాదం ఉంది. ఇప్పటికే కీలక నేతలు పార్టీని వీడుతున్న తరుణంలో, ఎన్నికల నుంచి తప్పుకుంటే పార్టీ పూర్తిగా బలహీనపడిందనే ముద్ర పడుతుంది. ఇది పార్టీ నుంచి భారీ వలసలకు దారితీసే అవకాశం ఉంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. పోరాటం చేయకుండా తప్పుకోవడం వల్ల వైసీపీకి దీర్ఘకాలికంగా నష్టమే జరుగుతుంది. ఓడినా పోరాడామనే ముద్ర ఉంటేనే క్యాడర్‌లో భవిష్యత్తుపై ఆశ చిగురిస్తుంది. వైసీపీ నాయకత్వం అధికార పార్టీ అక్రమాలను ఎండగడుతూనే, ప్రజాక్షేత్రంలో గట్టిగా నిలబడాలి. మార్చిలో జరగబోయే ఈ స్థానిక ఎన్నికలు వైసీపీకి ఒక "లిట్మస్ టెస్ట్" లాంటివి. ఈ పరీక్షలో పోటీ చేసి ఉనికిని చాటుకుంటుందో లేక బహిష్కరణ పేరుతో వెనకడుగు వేస్తుందో వేచి చూడాలి. ఏదేమైనా, ఈ నిర్ణయం ఏపీ రాజకీయాల్లో వైసీపీ భవిష్యత్తును నిర్ణయించబోతోంది.

# నిన్న 'అథెంటికేషన్', ఈ రోజు 'ప్రివిలేజ్'...

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ మీడియా ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అధికార పక్షం ప్రివిలేజ్ మోషన్ (సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం) ప్రవేశపెట్టే అవకాశం ఉందన్న వార్తలపై ప్రశ్నించడంతో ఆయన అసహనానికి గురయ్యారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాలంటూ జర్నలిస్టులకు హితవు పలికారు. గురువారం పార్లమెంట్ ప్రాంగణం వెలుపల తన కారు వద్దకు వస్తున్న రాహుల్‌ను మీడియా ప్రతినిధులు చుట్టుముట్టారు. ప్రివిలేజ్ మోషన్ గురించి స్పందన కోరగా, ఆయన ఒక్కసారిగా ఆగ్రహంతో స్పందించారు. "ప్రివిలేజ్ అనేది ఈరోజు మీ కోడ్ వర్డా? ఈ పదాన్ని మీకు ఈరోజే ఇచ్చారా? నిన్న 'అథెంటికేషన్' అన్నారు, ఈరోజు 'ప్రివిలేజ్' అంటున్నారు. మీరేమీ పూర్తిగా బీజేపీ ఉద్యోగులు కాదు కదా. కాస్త నిష్పక్షపాతంగా పనిచేయడానికి ప్రయత్నించాలి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. "మీడియాగా మీకు ఒక బాధ్యత ఉంది, వృత్తి గౌరవాన్ని కాపాడాలి" అని ఆయన సూచించారు. నిన్న లోక్‌సభలో మోదీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. భారతమాతను, దేశ ప్రయోజనాలను విదేశీ శక్తులకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఆధారం లేని ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ ఆయనపై ప్రివిలేజ్ మోషన్ తెస్తామని బీజేపీ ఎంపీలు హెచ్చరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ రాహుల్‌కు అండగా నిలిచింది. ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందంలో ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించే హక్కు ప్రతిపక్ష నేతకు ఉందని స్పష్టం చేసింది. కాగా, రాహుల్‌పై ప్రివిలేజ్ మోషన్ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, దీనికి బదులుగా ఆయనపై సబ్‌స్టాంటివ్ మోషన్ (వ్యక్తిగత ప్రాతిపదికన ఇచ్చే నోటీసు) ప్రవేశపెట్టే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# లేబర్ కోడ్ల అమలు ప్రక్రియ రద్దు చేయాలి

- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నాలుగు రోడ్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎఐటియుసి నిరసన




**వేంపల్లె - సూర్య వాస్తవం:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ల అమలు ప్రక్రియ రద్దు చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంహరించు కోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి,ఏఐటీయూసీ పులివెందుల నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు బ్రహ్మం డిమాండ్ చేశారు. గురు వారం స్థానిక వేంపల్లి నాలుగు రోడ్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని వివ ర్శించారు. కార్పొరేట్ల సేవలో నిమగమైన కేంద్ర ప్రభుత్వం కష్టజీవులకు, కార్మికులకు నష్టం చేకూర్చేలా కొత్తగా 4 లేబర్ కోడ్లను ప్రవేశపెట్టిందని, ఇవి అమలు జరిగితే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకై ప్రశ్నించే హక్కు కూడా కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్రోద్యమ కాలం నాటి చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఆర్థిక ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయ త్నిస్తుందని, ఈ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మిక వర్గం కష్టజీవులు అంగీకరించరని హెచ్చ రించారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాల న్నారు. ఆటో, హమాలీ, బిల్డింగ్ వంటి అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేసి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు లలిత శైలజ, లక్ష్మీ నాగేశ్వరమ్మ,భవన నిర్మాణ కార్మిక సంఘం యూనియన్ నాయకులు బాలాజీ, నాగేశ్వరరావు, బుజ్జి, సిద్దయ్య బాబా ఫక్రుద్దీన్, సుబ్బారావు, గంగయ్య ఆర్కే వ్యాలీ ఐఐఐటీ సెక్యూరిటీ యూనియన్ నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# నాలుగు 104 వాహనాల ధ్వంసం

- వాటి పరికరాలను తరలించి అమ్ముకున్న సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలి
- ప్రజల హక్కుగా ఉన్న ఆరోగ్యశ్రీ నిర్వీర్యం
- సీఎం రిలీఫ్ ఫండ్ కోసం నాయకుల ఇళ్ల చుట్టూ తిప్పుకుంటూ.. ప్రజల ఆత్మాభిమానాలతో ఆడుకుంటున్న కూటమి ప్రభుత్వం
- ప్రభుత్వ వైఫల్యాలపైన, ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వారిపై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టడం సరైన విధానం కాదు..
- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** నాలుగు 104 వాహనాలను యంత్రాలతో ద్వంసం చేసి వాటి విడి భాగాలను తరలించి అమ్ముకున్న ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా ఆరోగ్యం, సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్, అనంతరం జగన్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు వైద్యసేవలు అందించిన నాలుగు 104 వాహనాలకు చిన్నపాటి మైనర్ రిపేర్లు ఉండడంతో రాయచోటి ఏరియా ఆసుపత్రి లో ఉంచడం.. అనంతరం నెల రోజుల క్రిందట వాటిని పట్టణానికి దూరంగా ఉన్న డంపింగ్ యార్డుకు తరలించి,అక్కడ గుట్టుచప్పుడు కాకుండా యంత్రాల సహాయంతో పగులకొట్టి, వాహనాల విడిభాగాలను తరలించుకుపోయి పెద్దమొత్తంలో అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. ఈ సంఘటన ఎలా జరిగిందో ఒక అధికారి తెలియచేస్తున్నారన్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొంటూ, బాధ్యులపై పూర్తి స్థాయి విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేసి, ప్రభుత్వ నష్టాన్ని రికవరీ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకుపయోగపడే ప్రజా వాహనాలు- ప్రజా ఆస్థిపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించా రన్నారు. కూటమి ప్రభుత్వం 104, 108 సేవలను నిర్లక్ష్యం చేస్తోందని, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రయివేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీలకు అప్పగి స్తోందన్నారు. సుమారు రూ. 3,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రవేశపెట్టగా, జగన్ ప్రభుత్వం దానిని మరింత బలోపేతం చేసిందని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1059 జబ్బులుకు వైద్యం అందిస్తుండగా, గత జగన్ పాలనలో 3257 కు పెంచడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని రూ 25 లక్షలకు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. చికిత్సలు/ శస్త్ర చికిత్సల అనంతరం రోగి విశ్రాంతి తీసుకునే సమయంలో జీవన భృతి క్రింద వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 1519 రకాల జబ్బులకు రోజుకు రూ 225 చొప్పున అందించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ఆరోగ్య ఆసరాను ఎత్తేసిందన్నారు. ప్రజల హక్కుగా ఉన్న ఆరోగ్యశ్రీని ప్రస్తుతం ఆ పథకాన్ని నిర్వీర్యం చేస్తుండడంతో ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం రాజకీయ నాయకుల ఇళ్ల దగ్గర పడిగాపులు తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నదని, బిల్లులు, చెక్కుల కోసం ఆత్మాభిమానాన్ని చంపుకుంటూ ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యలపైన, ప్రభుత్వ వైఫల్యాపైన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపైన, సోషియల్ మీడియా వారిపై పోలీసుల ద్వారా ఒత్తిడి తెస్తూ , అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. ఒక పక్క రౌడీ మూకలు, మరో పక్కన పోలీసులే స్వయంగా రంగంలోకి దిగి, పార్టీలను మార్చేందుకు పోలీసు స్టేషన్ లలోనే పంచాయతీలు చేసి, బెదిరింపు లకు దిగే దుర్మార్గపు పరిస్థితులు దాపురించాయన్నారు. అధికార పార్టీ తరపున మధ్యవర్తులుగా పోలీసు వ్యవస్థను దిగజార్చు తున్నారన్నారు.

104 వాహనాల దోపిడీ ఘటనను తూతూ మంత్రంగా విచారణ చేస్తున్నట్లుగా తెలుస్తో ందన్నారు. ఈ ఘటన వెనుక ఎంత పెద్దవారున్నా బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు రక్షణగా నిలిచి.. అక్రమార్కులకు వ్యతిరేకంగా నిలవాల్సిన కొందరు పోలీసులు అధికార పార్టీ ఒత్తిళ్లమేరకు పనిచేస్తుండడం దురదృష్టకరమన్నారు. ఇలా చేస్తున్న వారి వివరాలు పార్టీ దృష్టిలో ఉన్నాయన్నారు. చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ అక్రమంగా, అన్యాయంగా పనిచేస్తూ అక్రమ కేసులు పెడుతున్న వారు ఎక్కడున్నా చట్టం నుంచి తప్పించు కోలేరని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

# ఘనంగా టాటా ఏఐఏ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**వేంపల్లె - సూర్య వాస్తవం:** దేశంలో అగ్రగామి జీవిత బీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ 25 సంవత్స రాలు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వేంపల్లిలో సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కడప రోడ్డులోని మహేష్ స్టూడియోలో టాటా ఏఐఏ లైఫ్ ప్లానర్ కాటం మహేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటం మహేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి కుటుంబానికి జీవిత బీమా, టర్మ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ అత్యవసరమని తెలిపారు. అనుకోని




పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేది బీమా పాలసీలేనని పేర్కొన్నారు. దేశంలో నెంబర్ వన్ సంస్థగా గుర్తింపు పొందిన టాటా ఏఐఏలో తక్కువ ప్రీమియంతో వివిధ రకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ భవిష్యత్తును భద్రపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యుడు పసుపులేటి బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కడప జిల్లా అధ్యక్షుడు కెపి.వెంకట రమణ, శ్రీనివాసులు, సురేంద్ర, శ్రీను, బాబు, పుల్లయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంపద కేంద్రాన్ని పరిశీలించిన తులసి రెడ్డి





**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లిలో పాపాగ్ని నదీ తీరాన నిర్మించిన సంపద కేంద్రాన్ని గురువారం రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. సంపద కేంద్రంలో పనిచేయుచున్న క్లాప్ మిత్రులు, హరిత రాయబారులు తమ సమస్యలను తులసి రెడ్డికి విన్నవించుకున్నారు. తమకు నెలకు 6000 రూపాయలు ఇస్తారని,అది ఏమాత్రం చాలదని,జీతం పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని చెప్పారు.అది కూడా గత మూడు నెలలుగా ఇవ్వడం లేదన్నారు. తులసి రెడ్డి వెంటనే జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయారు. తన దృష్టికి ఇంతవరకు రాలేదని,ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తానని జిల్లా పంచాయతీ అధికారి చెప్పారు. సంపద కేంద్రం ప్రాంగణాన్ని చాలా పరిశుభ్రంగా ఉంచినందుకు సిబ్బందిని తులసి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ రక్తపరీక్షలు నిర్వహించాలి

- మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య





**వేంపల్లె - సూర్య వాస్తవం:** జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికీ రక్తపరీక్షలు నిర్వహించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి ఈ వారంలో ఏమైన మలేరియా, డెంగ్యూ కేసులు ఏమైనా నమోదయ్యాయా అని తాళ్లపల్లె ల్యాబ్ టెక్నీషియన్ హరి ప్రసాద్‌ని అడిగి వివరాలు తెలుసుకోవడమైనది. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి ప్రతి బుధవారం, శనివారం ల్యాబ్‌కు అందజేయాలని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే, దోమలు నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారీ చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుందని సిద్దయ్య అన్నారు.

# డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన

**పామిడి - సూర్య వాస్తవం:**

స్థానిక పామిడి పట్టణంలో టిసి గవర్నమెంట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు, వాటి నుండి ఎలా కాపాడుకోవాలి అన్న అంశం గురించి సమావేశంలో పామిడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ నాయక్ సమక్షంలో జరిగింది. సీఐ మాట్లాడుతూ డ్రగ్స్ అనేది ఒక మహమ్మారి అని దానికి యువత ఎంత దూరం ఉంటే అంత మంచిదని మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని తెలియజేశారు. డ్రగ్స్ వల్ల యువత పెడదారి పడుతున్నారని వాటి వల్ల కలిగే ప్రమాదాలు, నష్టాలు, అనారోగ్యాల గురించి మంచిగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఇందులో ఈగల్ క్లబ్ నుండి పీడీ రామకృష్ణ , సి. సుధాకర్ ఇమ్రాన్, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలను కాపాడుకుందాం

## - పి. రామచంద్రయ్య



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** కార్మిక చట్టాలను కాపాడుకుందాం అని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్. కృష్ణయ్యలు అన్నారు.కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా గురువారం పత్తికొండలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రధాన రహదారి గుండా ర్యాలీ చేపట్టి నాలుగు స్తంభాల మండపం దగ్గర ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య, సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్ అధ్యక్షతన సార్వత్రిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే 100 రోజుల లోపు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెప్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా కుదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నాలుగు లేబర్ కోడ్ లు, ఓ బి జీ రాంజీ చట్టాలను రద్దుచేసి, పాత చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంట లకు కనీస మద్దతుధర చట్టం తీసుకురావాలని, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎం.రంగన్న, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి సురేంద్ర కుమార్, సిఐటియు మండల కార్యదర్శి రవిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి డిహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు గురుదాస్ సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జోలపురం కాశి, దూదే కొండ ఎంపీటీసీ కే పెద్ద వీరన్నగిడ్డయ్య గౌడ్, వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, గౌడ్ అంగన్వాడి నాయకురాలు కాంతమ్మ చిట్టెమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు పావని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు బుజ్జులు శికామణి నరసన్న మెడికల్ యూనియన్ దేవయ్య ,భాషా విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్‌రాజు, స్కావెంజర్స్ యూనియన్ నాయకురాలు సుంకమ్మ, లక్ష్మీదేవమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు కొమ్ము రామంజి గడ్డ రంగస్వామి ఉచ్చురప్ప మనోహర్, దూదేకొండ, పెద్ద హుల్తి జూటూరు, పత్తికొండ టౌన్ఆటో యూనియన్ నాయకులు హమాలి వర్కర్ సీనియర్ నాయకులు సోము శేఖర్, కొండయ్య సుంకన్న నాగన్న నరసింహుడు , నడిపిన ,మద్దయ్య వ్యాపారస్తుల సంఘం నాయకులు శీను, భాష తదితరులు పాల్గొన్నారు.



## అక్షర కళాశాల సీనియర్ విద్యార్థులకు

# ఘనంగా వీడుకోలు సమావేశం




**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లిలో అక్షర బాలికల జూనియర్ కళాశాల నందు సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘణం గా జరిగింది. ఈ సమావేషానికి ముఖ్య అథిదులు గా పులివెందుల జడ్.పి.టి.సి మారెడ్డి లతారెడ్డి , కాంబల్లి మాజీ సర్పంచ్ భూమిరెడ్డి ఉమాదేవి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుస్మా , వేంపల్లి మండల పరిషత్ అధికారి కుళాయమ్మ , సిడిపిఓ సుజాత , పోలీస్ కానిస్టేబుల్ హరిత తదితరులు హాజరై విద్యార్థినీలను ఉద్దేశించి ప్రసంగించారు. పులివెందుల జడ్.పి.టి.సి మారెడ్డి లతారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు చేస్తుందన్నారు మహిళలు అన్ని రంగాలలో విజయాలు సాధించాలని అందుకు కళాశాల స్థాయి నుంచే ఒక ప్రణాళికను ఎర్పాటు చేసుకోవాలన్నారు.కాంబల్లి మాజీ సర్పంచ్ భూమిరెడ్డి ఉమాదేవిలి మాట్లాడుతూ మహిళలు చదవడం ద్వారా ఇంటిలోనూ రాష్ట్ర అభివృద్ధిలోనూ భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంటుందన్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే చదవడం ఒకటే మార్గం అన్నారు ఆడపిల్లలను ఉన్నత విద్య చదివిస్తున్న తల్లిదండ్రులను ఆమె అభినందించారు ప్రతి ఒక్కరూ మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను కూడా చదివించాలని కోరారు.బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మా మాట్లాడుతూ చదివిన తర్వాత ఉద్యోగం రాకపోతే




బాధపడాల్సిన అవసరం లేదన్నారు. పారిశ్రామికవేత్తగా రాజకీయవేత్తగా ఇలా వివిధ రంగాలలో అత్యుత్తమ స్థాయికి ఎదగడమే లక్ష్యంగా కష్టపడాలని కోరారు.వేంపల్లి మండల పరిషత్ అధికారి కుళాయమ్మ , సిడిపిఓ సుజాత, పోలీస్ కానిస్టేబుల్ హరిత మాట్లాడుతూ చదివేట టువంటి విద్యార్థినీలు సెల్ఫోన్‌కు దూరంగా ఉండాల న్నారు. ప్రణాళిక బద్ధంగా చదవడంతో పాటు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. కళాశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకి అథిదుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరిగింది.. ఈ కార్యక్రమంలో అక్షర బాలికల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విమాన సేవల విస్తరణపై కేంద్ర మంత్రికి వినతి

- సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నాం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని ఢిల్లీలో కలిసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** కడప విమానాశ్రయం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు విమానాల సేవలను పెంపొందించాలని కోరుతూ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకుసాగుతున్న క్రమంలో, కడప విమానాశ్రయం ద్వారా కడప జిల్లాకు మెరుగైన విమాన కనెక్టివిటీ కల్పిస్తే రాయలసీమ ప్రాంత అభివృద్ధికి, వ్యాపార, పర్యాటక రంగాల పురోగతికి దోహదపడుతుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.

# కనీస సదుపాయాలు కల్పించాలి

## - దేవాదాయ కమిషనర్



**అనంతపురం - సూర్య వాస్తవం:** శివరాత్రి పండుగ సందర్భంగా భక్తజనులకు ఎటువంటి లోటుపాట్లు , ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ఆదేశించారు. గౌరవ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ వారి ఆదేశం మేరకు గురువారం అనంతపురం నగరం మొదటి రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం, ముసలమ్మ కట్ట తదితర ఆలయాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయా ఆలయాల ఉద్యోగ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు , ఆదేశాలు జారీ చేశారు. అలాగే పవిత్ర శివరాత్రి వేడుకలలో జరిగే కార్యక్రమాల గురించి నిర్వాహకుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినమున ఆలయాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు గా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రద్దీ నీ ముందస్తుగా గుర్తించి పోలీసు శాఖ వారికి కచ్చితంగా బందోబస్తు కొరకు తెలియజేయాలని పేర్కొన్నారు. అలాగే భక్తులు వరుస క్రమంలో వచ్చే విధంగా బ్యారిగేడ్ల ఏర్పాటు, తప్పనిసరిగా సీసీ కెమెరాలు, నిరంతర విద్యుత్ సరఫరా తో పాటు విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం , మరుగుదొడ్ల ఏర్పాటు , దేవాలయానికి రాకపోకల ప్రవేశం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. విధులను నిర్వర్తిస్తున్న సంబంధిత శాఖల సిబ్బంది బాధ్యత గా వారికి అప్పజెప్పిన పనులను పూర్తి చేయాలని ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. గౌరవ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ వారి ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ తో పాటు ఆయా దేవస్థానాల కార్యదర్శులు అన్నామల్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెలో భారీ జన సందోహంతో ర్యాలీ

## - కార్మిక హక్కులను కాపాడుదాం అంటూ సిపిఐ వామపక్షాల నిరాశన



**పామిడి - సూర్య వాస్తవం:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ల అమలు ప్రక్రియ రద్దు చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంహరించు కోవాలని పామిడిలో కమ్యూనిస్టు పార్టీ వామపక్షాల ఆధ్వర్యంలో.గురువారం స్థానిక కొత్త బస్టాండ్ నుండి బీసీసీ రోడ్డు గుండా అంబేద్కర్ సర్కిల్లో మౌనరాగం నిర్వహించి ర్యాలీగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ల సేవలో నిమగమైన కేంద్ర ప్రభుత్వం కష్టజీవులకు, కార్మికులకు నష్టం చేకూర్చేలా కొత్తగా 4 లేబర్ కోడ్లను ప్రవేశపెట్టిందని, ఇవి అమలు జరిగితే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకై ప్రశ్నించే హక్కు కూడా కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.స్వాతంత్రోద్యమ కాలం నాటి చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఆర్థిక ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మిక వర్గం కష్టజీవులు అంగీకరించరని హెచ్చరించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఆటో, హమాలీ, బిల్డింగ్ వంటి అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేసి న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రహీం, నాగరాజు, కోదండరామిరెడ్డి, చౌడప్ప, ఏఐటిసి నాయకులు అంగన్వాడి వర్కర్స్,ఆశ వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట నుంచి పాదయాత్రగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం చేరుకున్న భక్తులు

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలం ఎర్రగుంట్ల గ్రామం నుంచి ఈనెల 6 తేదీ నుంచి పాదయాత్రగా 60 మంది బయలుదేరి 12వ తేదీ బ్రహ్మంగారిమఠం చేరుకొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్నారు. వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మఠాధిపతులు పూజ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామివారిని దర్శించు కున్నారు అత్యంత భక్తి భావంతో వారిని సన్మానించారు. అనంతరం రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించారు.





## ఉద్యోగ భద్రత కోసం మధ్యాహ్న భోజన కార్మికుల ఉద్యమ హెచ్చరిక

### - స్వచ్ఛంద సంస్థలకు అప్పగింత యత్నాలు విరమించాలంటూ డిమాండ్



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు పోరాటానికి సిద్ధమవుతున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మి వెల్లడించారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సభ్యుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా నాయుడుపేట మండల సిఐటియు అధ్యక్షులు ఎస్.మహేష్ బాబు, కార్యదర్శి శివకవి ముకుంద, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.విజయమ్మలు మాట్లాడుతూ, అనేక ఏళ్లుగా ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పేర్కొంటున్నప్పటికీ, వారికి తగిన రక్షణా చర్యలు, వేతన హామీలు కల్పించడం లేదన్నారు. కొత్త కార్మిక చట్టాల అమలుతో కార్మికుల హక్కులు మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న కార్మికుల సేవలను గుర్తించి, గౌరవ వేతనం పెంపు, పదవీ విరమణ సదుపాయాలు, సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు నాయకులు హెచ్చరించారు. కార్మికులంతా ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్షులు షేక్ రిజియా, సిఐటియు నాయకులు అబ్దుల్లా, కాలేషా, ఐదు మండలాల మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, చందాని రజియా, భారతి, సుగుణమ్మ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

### - ఆర్‌డిఓకు వినతి

**పులివెందుల - సూర్య వాస్తవం :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి సి. చిన్నయ్య కి కార్మిక రైతు సంఘాల నేతలు గురువారం వినతిపత్రం సమర్పించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా ఉన్న ఈ చట్టాల వల్ల కలిగే నష్టాలను నేతలు వివరించారు. 9 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను దోచుకోవడానికే 4 లేబర్ కోడ్స్‌ను తెచ్చారని విమర్శించారు.పనిగంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం కనీస వేతనం రోజుకు కేవలం రూ. 178/- గా నిర్ణయించడం దారుణమని పేర్కొన్నారు.ఈఎస్ఐ పీఎఫ్ పరిమితులను పెంచడం ద్వారా 85% పైగా పరిశ్రమల్లో కార్మికులకు సామాజిక భద్రత కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ మరియు విత్తన సవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి ఐ టి యూ మండల కార్యదర్శి ఎస్. గఫూర్, సి పి ఐ ఏరియా కమిటీ కార్యదర్శి పి.వెంకట రాములు,ఏ ఐ కె ఎస్ అధ్యక్షులు సింగం మల్లికార్జున్ రెడ్డి,అంగన్‌వాడీ యూనియన్ ఇంచార్జ్ చెరువు సలీమా,ఏఐటియుసి కన్వీనర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించి ఈ నల్ల చట్టాలను రద్దు చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## అందుల ఆశ్రమం లో అన్నదానం, పండ్ల పంపిణీ

### - చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య



**పులివెందుల - సూర్య వాస్తవం :** కడప పార్లమెంట్ సభ్యులు వై. ఎస్ అవినాష్ రెడ్డి సమతమ్మ వివాహ దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీ వీరానారాయణమ్మ అందుల ఆశ్రమం నందు చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అందులకు అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, నూరభాష్ రాష్ట్ర అధ్యక్షులు రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు కిషోర్ ల చేతులమీదుగా అన్నదాన ప్రసాదాన్ని అందులకు వడ్డించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డిని వారి సతీమణి సమతమ్మ వివాహ దినోత్సవ సందర్భంగా అందులకు అన్నదానం వడ్డించడం సంతోషకరంగా ఉందని, అదేవిధంగా సకల దేవతలు వారి దంపతులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు కనక, వీరారెడ్డి, సంపత్, మహేష్,నట్టుశేఖర్, ఆశ్రమ నిర్వాహకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పదవులు కాదు... ప్రజలే ముఖ్యం

- పార్టీకి సేవకుడిగా పనిచేస్తా
- అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ రావాలి
- దేశంలోనే అతిపెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్
- రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మౌలానా నవాజ్ బియాబానీ చిష్తిఉల్ ఖాద్రీ నియామకం

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజలే ముఖ్యమని పార్టీ కోసం నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మౌలానా నవాజ్ బియాబానీ చిష్తిఉల్ ఖాద్రీ తెలిపారు. గురువారం నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు దాదాగాంధీ చేతుల మీదుగా మౌలాన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా సయ్యద్ జబియుల్ల నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మౌలానా నవాజ్ బియాబానీ చిష్తిఉల్ ఖాద్రీ సూర్య వాస్తవం దినపత్రికతో మాట్లాడుతూ..... గ్రామాల అభి వృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందని అయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ రావాలని ఆయన తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద సెక్యులర్ పార్టీ అని అన్నారు. జిల్లాలో అన్ని వర్గాలను కలుపుకుంటూ అందరినీ కలుపుతూ పని







చేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైస్ షర్మిలమ్మ గార్ల నాయకత్వంలో ప్రజా శ్రేయస్సు, సంస్థాభివృద్ధి కోసం, క్రమశిక్షణతో విశ్వాసంతో జిల్లా సీనియర్ నాయకులు, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే కార్యకర్తలను కలుపుకొని సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా లక్ష్య సాధన కోసం కాంగ్రెస్ పార్టీ బృందంతో కలిసి అందరిని ఒకే తాటిపై తీసుకొచ్చి రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటామని ఆయన తెలియజేశారు.

## జగన్మోహన్ రెడ్డి పట్టుదల వదిలి

# అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలి

- అపరిష్కృత సమస్యలను పరిష్కరించే ప్రయత్నం మా వైపు నుంచి చేస్తాం
- నాటు కోళ్ల ధరల పెంపుపై పార్లమెంటులో ప్రసంగం అర్ధరహితం
- జగన్ తీరుపై బి.టెక్ రవి వ్యాఖ్యలు

**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా పట్టుదల వదిలి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని, అధికారపక్షంలో ఉన్నందున అపరిష్కృత సమస్యలను పరిష్కరించే ప్రయత్నానికి మా వంతు సహకారం అందిస్తామని, నాటు కోళ్ల ధరలు పెరుగుతున్నాయంటూ ఎంపీ అవినాష్ రెడ్డి పార్లమెంటులో ప్రసంగం అర్థరహితమని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. గురువారం పులివెందులలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో జగన్ రెడ్డి తీరుపై ఆయన మండిపడుతూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఏయే రంగాలకు ఎంత నిధులు కేటాయించాలో చర్చించే కీలకమైన వేదిక అని, ఒక ఎమ్మెల్యేగా జగన్ మోహన్ రెడ్డి వీటికి హాజరుకాకపోవడం విచారకరమని, ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే సాకుతో సభను బహిష్కరించడం ప్రజలను అవమానించడమేనని, హోదా అనేది ప్రజలు నిర్ణయించేదని, పులివెందుల ప్రజలు మిమ్మల్ని నమ్మి ఎమ్మెల్యేగా




గెలిపించినప్పుడు, సభకు వెళ్లి వారి సమస్యలను వినిపించాల్సిన బాధ్యత మీపై ఉన్నదని, నియోజకవర్గం లోని వెలమారిపల్లె, పల్లె గ్రామాల్లో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, అసెంబ్లీలో దీనిపై ఎవరు మాట్లాడాలని ప్రశ్నించారు. న్యాక్ బిల్డింగ్ వెనుక మరియు బాకరాపురం వద్ద అండర్ డ్రైనేజీ పనుల కోసం రోడ్లు తవ్వేసి అర్థాంతరంగా వదిలేశారని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వం 30 ఏళ్లు మేమే అధికారంలో ఉంటామన్న అతి విశ్వాసంతో పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. మా వంతుగా మేము పులివెందుల నియోజకవర్గం మీద ప్రభుత్వం నుంచి నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని పెండింగులో ఉన్న సమస్యలను ఒక్కోటి ఒక్కోటి గా మేము పరిష్కరిస్తున్నామని, మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం పులివెందుల ఎమ్మెల్యేగా ఉన్నారు కాబట్టి మీరు కూడా పులివెందుల నియోజకవర్గ సమస్యల మీద దృష్టి పెట్టాలని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు అధికారుల పర్యవేక్షణ వల్ల అరటి ధర టన్నుకు 25,000 రూపాయలకు చేరిందని, దీనివల్ల రైతులు సంతోషంగా ఉన్నారని, కడప ఎంపీ పార్లమెంటులో నాటుకోడి ధరల గురించి మాట్లాడటం హాస్యాస్పద మని, ధర పెరిగితే అది రైతుకే లాభమని హితవు పలికారు. ఒక ఎంపీగా ఈ ప్రాంతానికి బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయడం మరియు రైళ్లను నిలుపుదల చేయడం వంటివి కావని, ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈసారి శనగ దిగుబడి బాగా వచ్చిందని (ఎకరాకు 12-13 క్వింటాళ్లు), మద్దతు ధర కల్పించే విషయంలో వ్యవ సాయ మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించామని, డి.సి. ఎం.ఎస్ ద్వారా శనగలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, ఎర్రబల్లి చెరువు నిండడంతో ఆ ప్రాంత రైతాంగం నీరు ఎక్కువ అయ్యింది అని వాపోతున్నారని, పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక సమయంలో యర్రబల్లె చెరువుకు నీళ్ళు ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఉండి పులివెందుల ప్రాంతానికి

# ఒక్క రూపాయి తీసుకురాలేని అసమర్థుడు

- కోతల రాయుడు బోగస్ బీటెక్ రవి
- బీటెక్ రవి వ్యాఖ్యలపై మండిపడ్డ పులివెందుల వైకాపా నాయకులు

**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల ప్రాంత అభివృద్ధి వైఎస్ కుటుంబంకుల చలవే అని, అడ్డదారిలో అందలమెక్కిన మీరు రానున్న ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని, ఎడ్ల పందాలు మరియు కోడి పందాలు మీకు తెలిసిన సేవా కార్యక్రమాలు అని బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలపై పులివెందుల వైకాపా నాయకులు మండిపడ్డారు. గురువారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా నాయకులు మాట్లాడుతూ కోతల రాయుడు బోగస్ రవి కోటలు దాటే మాటలు తప్ప చేతలు లేని చేత కానీ దద్దమ్మ, అధికారం లో ఉండి కూడా ఒక్క రూపాయి కూడా పులివెందుల ప్రాంతానికి తీసుకురాలేని అసమర్థుడు, అధికారం లో ఉన్నా లేకున్నా పులివెందుల మున్సిపాలిటీ లోని భాకరాపురం, న్యాక్ బిల్డింగ్, ఎర్రగుడి పల్లి, కమ్యూనిటీ హాల్ కోసం దాదాపు రెండు కోట్ల రూపాయల ఎంపీ నిధులు తెచ్చిన ఘనత వైఎస్ జగన్, ఎంపీ అవినాష్ రెడ్డి దని, పులివెందుల ప్రజలకు వైఎస్ కుటుంబానికి మధ్య ఉన్న ఆత్మీయత వెలకట్టలేనిది, పులివెందుల ప్రాంతం వైఎస్ జగన్, వైయస్ రాజశేఖర్



రెడ్డి పాలనలో సస్యశ్యామలంగా ఉండేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జూదానికి,కోడి పందేలకు,అక్రమ మైనింగ్ కు అడ్డాగా మార్చిన ఘనత బీటెక్ రవి దే అని, పార్లమెంట్ లో ఎంపీ రాష్ట్రానికి జిల్లాకు సంబంధించిన కీలకాంశాల గురించి మాట్లాడిన మాటలు నీకు వినపడలేదా, కనపడలేదా కేవలం జాతీయ లైవ్ స్టాక్ మిషన్ క్రింద ఉన్న పౌల్ట్రీ రైతుల ఆవేదన గురించి మాట్లాడితే దాన్ని వక్రీకరించి మాట్లాడి, ప్రెస్ మీట్ లో నీ ప్రక్కన ఉన్న వారే నవ్వుకొనే విధంగా కమెడియన్‌గా అపహాస్యం పాలు అవుతు న్నావు, నిజంగా ఇది అనవసరం అయితే కేంద్ర ప్రభుత్వం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం , జరిగింది ఈ విషయం బిటెక్ రవికి తెలియక జోకర్ లా వ్యవహరిస్తున్నారని, మార్కెట్ లో అరటి ధరలు 3000 రూపాయలు ఉన్నప్పుడు కనీసం చలనం లేని ప్రభుత్వం జగన్ రైతులకు సంఘీభావంగా మాట్లాడటం రాద్ధాంతం అంటున్నారు, సొంత నియోజక వర్గంలో రైతులు ఇబ్బంది పడుతున్నప్పుడు బిటెక్ రవి ఎక్కడ విలాసాలు చేస్తున్నాడో అర్థం కాలేదు, అసలు ధరలే తగ్గలేదు అని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ధర బాగున్నప్పుడు దానికి మేమే కారణం అని కనీసం వ్యవసాయ పరిజ్ఞానం లేకుండా చెప్పుకోవడం సిగ్గుచేటు, గిట్టుబాటు ధరలు లేన ప్పుడు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి రైతులకు మేలు చేసి చిత్తశుద్ధి నిరూపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ పులివెందల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షులు, పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ రాజశేఖర్, లింగాల మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ నాయకులు రసూల్, దాసరి చంద్రమౌళి, రవి, ఈశ్వరయ్య, మరియు ఇతర వైకాపా




# సామాజిక పరిస్థితులపై 'అస్సీ'

తాప్సీ నటిస్తున్న కొత్త ప్రాజెక్టు 'అస్సీ'. ఇంటెన్స్ కోర్టు రూమ్ థ్రిల్లర్‌తో ఈ సినిమా రానుంది. దేశంలోని న్యాయవ్యవస్థ.. సామాజిక పరిస్థితులపై ఈ చిత్రం తెరకెక్కించారు. ఈ చిత్రం కేవలం వినోదాన్ని మాత్రమే కాకుండా, ఆలోచన రేకెత్తించే ఒక సామాజిక సందేశాన్ని కూడా ఇవ్వబోతుందని తెలుస్తోంది. సినిమా విడుదలకు ఒక వారం ముందుగానే వివిధ నగరాల్లో స్పెషల్ స్క్రీనింగ్స్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తాప్సీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక భావోద్వేగపూరితమైన నోట్ షేర్ చేశారు. 'హిందీ పరిశ్రమలో వాస్తవిక కథలు లేవని విమర్శిస్తూ మనం ముసుగులో దాక్కోవద్దు. ప్రపంచ సినిమాతో మనం పోటీ పడాలంటే, ముందుగా మన దేశీ కథలను మనం ఆదరించాలి' అని ఆమె పేర్కొన్నారు. మౌనంగా ఉంటే భవిష్యత్తులో మంచి సినిమాలు రాకుండా పోతాయని, ప్రతిభ ఉన్న సినిమాలకు మన గొంతుక తోడవాలని ఆమె పిలుపునిచ్చారు.. 'ఈ సినిమాలో మా కథనంపై మాకు నమ్మకం ఉంది, మీరు కూడా థియేటర్లకు వచ్చి మంచి సినిమాలకు మద్దతు ఇవ్వండి' అని తాప్సీ కోరారు.

# మార్చి 6న 'సతీ లీలావతి'



లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జంటగా నటించిన సినిమా 'సతీ లీలావతి'. తాతినేని సత్య దర్శకత్వంలో నాగ మోహన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మార్చి 6న ఈ మూవీని విడుదల చేయబోతున్నట్టు తాజాగా చిత్రబృందం ప్రకటించింది.

ఈ కార్యక్రమంలో లావణ్య మాట్లాడుతూ 'ఇది పూర్తిగా వినోదాత్మక చిత్రం. ఈ సినిమాను చూసి పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. తాతినేని సత్య మాట్లాడుతూ, 'కమల్ హాసన్ గారు చేసిన 'సతీ లీలావతి'తో నా సినిమాని పోల్చను. అయితే అందరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను తీశాను' అని చెప్పారు.

'పాత 'సతీ లీలావతి' ఎంత పెద్ద హిట్ అయ్యిందో ఈ సినిమా కూడా అంత హిట్ కావాలని కోరుకుంటున్నా'నని నటుడు సప్తగిరి అన్నారు. ఈ చిత్రంలో నరేష్, వీటీవీ గణేష్, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషించారు.

# 'దృశ్యం 3' కీలక పాత్రలో ప్రకాష్‌రాజ్



అజరు దేవగణ్ కథానాయకుడిగా అభిషేక్ పాఠక్ దర్శకత్వంలో 'దృశ్యం 3' సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ప్రకాష్‌రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. షూటింగ్ సందర్భంగా ప్రకాష్‌రాజ్ మాట్లాడుతూ ఇంత అద్భుతమైన ఫ్రాంచైజీలో భాగమవడం సంతోషంగా ఉందని అన్నారు. ఓ ప్రత్యేకమైన పాత్రలో తాను నటించానన్నారు. అక్షరుఖన్నా స్థానంలో జైదీప్ అహ్లావత్ నటిస్తున్నట్టు నిర్మాత కుమార్ మంగత్‌పాఠక్ ఇటీవల ప్రకటించారు. ఈ సినిమాను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేసేలా నిర్మాతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



# ఇషాన్ మెరుపు ఇన్నింగ్స్

**- కిషన్, హార్దిక్ అర్ధసెంచరీలు**
**- నమీబియాపై టీమిండియా గెలుపు**



న్యూఢిల్లీ: టి20 ప్రపంచకప్ గ్రూప్-ఎలో భారతజట్టు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసుకొని అగ్రస్థానానికి ఎగబాకింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో నమీబియాతో గురువారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 93 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 209పరుగుల భారీస్కోర్ నమోదు చేయగా.. ఛేదనలో నమీబియా జట్టు 18.2ఓవర్లలో 116 పరుగులకు ఆలౌటైంది. నమీబియా జట్టు టాపార్డర్ బ్యాటర్లు స్టీన్‌కాంప్(29), ఫ్లింకెన్(22), కెప్టెన్ ఎరాస్మస్(18) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించగా.. భారతజట్టు బౌలర్లు వరుణ్ చక్రవర్తికి మూడు, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యాకు రెండేసి, ఆర్ష్‌దీప్, దూబే, బుమ్రాకు ఒక్కో వికెట్ దక్కాయి. తొలుత ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా అర్ధసెంచరీలకి తోడు సంజు శాంసన్, తిలక్ వర్మ రాణించడంతో భారత జట్టుకు అదిరిపోయే ఆరంభం లభించింది. ఇషాన్ కిషన్ 20బంతుల్లోనే అర్ధసెంచరీతో మెరిసాడు. ఓవ రాల్‌గా 24 బంతుల్లో 61 పరుగులతో రాణించాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి భారత్ వికెట్ నష్టానికి 86 పరుగులతో పటిష్ట స్థితిలో నిలిచింది. ఆ తర్వాత తిలక్ వర్మ (25), సూర్యకుమార్ యాదవ్ (12) త్వరగానే వెనుదిరిగినా, హార్దిక్ పాండ్యా (52; 28బంతుల్లో 4ఫోర్లు, 4సిక్సర్లు) అద్భుత అర్ధ సెంచరీతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. దీంతో భారతజట్టు 16ఓవర్లు ముగిసేసరికి 4వికెట్ల నష్టానికి 184పరుగులతో పటిష్ట స్థితిలో నిలిచింది. చివర్లో టీమిండియా కేవలం 4 పరుగుల తేడాతో 5 వికెట్లు కోల్పోయింది. నమీబియా బౌలర్లు ఎరాస్మస్ (4/20) మెరిసాడు.

**స్కోర్‌బోర్డు...**

ఇండియా ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (సి)షింకోంగో (బి)ఎరాస్మస్ 61, సంజు శాంసన్ (సి)స్టీన్‌కాంప్ (బి)షికాంగో 22, తిలక్ వర్మ (సి)స్మిత్ (బి)ఎరాస్మస్ 25, సూర్యకుమార్ (స్టంప్)గ్రీన్ (బి)స్కోట్జ్ 12, హార్దిక్ పాండ్యా (సి)లిచెర్ (బి)ఎరాస్మస్ 52, దూబే (రనౌట్)షికోంగో (బి)ఎరాస్మస్ 23, రింకు సింగ్ (సి)ఎరాస్మస్ (బి)స్మిట్ 1, అక్షర్ పటేల్ (బి)ఎరాస్మస్ 0, వరుణ్ చక్రవర్తి (నాటౌట్) 1, ఆర్ష్‌దీప్ (రనౌట్)క్రుగర (బి)గ్రీన్ 2, అదనం 10. (20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 209 పరుగులు.

వికెట్ల పతనం: 1/25, 2/104, 3/120, 4/124, 5/205, 6/205, 7/206, 8/206, 9/209

**బౌలింగ్:** రూబేన్ 4-0-38-0, షికోంగో 3-0-41-1, స్మిట్ 4-0-50-1, హింగో 1-0-18-0, ఎరాస్మస్ 4-0-20-4, స్కోట్చ్ 4-0-41-1.

**నమీబియా ఇన్నింగ్స్:** స్టీన్‌కాంప్ (బి)వరుణ్ చక్రవర్తి 29, ఫ్లైలింక్ (సి)దూబే (బి)ఆర్ష్‌దీప్ 22, జాన్ నికోల్ (సి)అక్షర్ (బి)వరుణ్ చక్రవర్తి 13, ఎరాస్మస్ (సి)తిలక్ వర్మ (బి)అక్షర్ పటేల్ 18, స్మిత్ (బి)వరుణ్ చక్రవర్తి 0, గ్రీన్ (హిట్ వికెట్) దూబే 11, మలన్ (సి)బుమ్రా (బి)అక్షర్ 5, ట్రంపెల్‌మ్యాన్ (బి)బుమ్రా 6, షోల్ట్ ?జ (సి)అక్షర్ (బి)హార్దిక్ 4, షికోంగో (ఎల్‌బి)హార్దిక్ 0, హింగో (నాటౌట్) 0, అదనం 8. (18.2ఓవర్లలో ఆలౌట్) 116 పరుగులు.

వికెట్ల పతనం: 1/33, 2/67, 3/86, 4/86, 5/88, 6/94, 7/111, 8/115, 9/115, 10/116

**బౌలింగ్:** హార్దిక్ 4-0-21-2, ఆర్ష్?దీప్ 3-0-36-1. దూబే 2.2-0-11-1, బుమ్రా 4-0- 20-1, వరుణ్ 2-0-7-3, అక్షర్ 3-1-20-2.

# ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు..

**- చదువుకునేందుకు సిగ్గుపడకండి**

**- ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవోల పిలుపు**






**కదిరి– సూర్య వాస్తవం :** వయసుకు చదువుకు తేడా ఉండదని ఏ వయసులో అయినా చదువుకు నేందుకు ఆసక్తి ఉండాలంటూ నల్ల చెరువు తనకల్లు ఎంపీడీవోలు అశోక్ కుమార్ రెడ్డి రామ్ కుమార్ పేర్కొన్నారు ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ రెక్క మాను సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. చదువుకునేందుకు సిగ్గుపడకూ డదని ఇల్లాలు చదివే ఇంటికి వెలుగు అంటూ చదువు గురించి క్షుణ్ణంగా వివరించారు. మొదట కదిరి మున్సిపాలిటీ లోని మెప్మా కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం నల్లచెరువు, తనకల్లు మండల కేంద్రాల్లోని డిఆర్డిఏ మండల సమాఖ్య కార్యాలయాలలో వాలంటీర్లకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరం ఎవరి స్థాయిలో వారు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు 40 గంటల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ఎవరో కూడా నిర్లక్ష్యం చేయకుండా సాయంత్రం వేళలో కనీసం ఒక గంట సేపు నిరక్షరాశులకు అక్షరాభ్యాసం నేర్పించాలని సూచించారు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కూడా ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ప్రతి కుటుంబంలో చదువుకున్న వాళ్ళు ఉంటే ఆ ఇల్లంతా అభివృద్ధి బాటలో నడుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ క్రైమ్ కూడా పెరిగిపోయిందని అందువల్ల ప్రతి ఒక్కరు నిరక్షత నుంచి బయటపడి కనీసం సంతకం చేసి బ్యాంక్ పాస్బుక్ నెంబర్ తెలుసుకునే విధంగా అయినా చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చదువురాని వారి పట్ల నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని అలా మాట్లాడితే వారి మనసులు బాధపడి చదువుకోవడానికి సుముఖత చూపరని పేర్కొన్నారు అందువల్ల వారిపట్ల ప్రేమాభిమానాలు చూపి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ సిబ్బంది సతీష్ కుమార్,శివ కుమార్, సీఓలు గిరీష్, మురళికృష్ణ, ఆంజనేయులు, కృష్ణమూర్తి,గంగ రత్నమ్మ, నల్లచెరువు డిప్యూటీ ఎంపీడీఓ బాబురావు, వెలుగు ఇన్చార్జి ఏపిఎం జయంతి, ఎంఈఓ లు తిరుపాల్ నాయక్, చెన్నకేశవ కుమార్,, ఎంపీడీవో రాంకుమార్, వెలుగు సీసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**- దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్**



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండలము అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ జాతర ఉత్సవాలు ఈనెల 17, 18,19 తేదీల్లో జరుగు సందర్భంగా దేవదాయశాఖ ఉప కమిషనర్ పట్టెం గురుప్రసాద్ ఉత్సవాల ఏర్పాట్లను పరివేక్షించారు. ఈ సందర్భంగా ఉత్సవాలలో భక్తులకు త్రాగునీరు,మజ్జిగ,క్యూ లైన్, శానిటేషన్,ఉచిత దర్శనాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని సౌక ర్యాలు కల్పించాలని ఆలయ ఈవో కే శ్రీనివాసులుకు చైర్మన్ యస్ వెంకటేశ్వర్లు, దేవస్థాన సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పూజారి ఆదిమూలం రెడ్డిశేఖర్, ఆదిమూలం రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో మోటార్ దొంగల బెడద

**- ట్రాన్స్ఫార్మర్లు, స్టార్టర్లు, రాగి వైర్లు ఎత్తుకెళ్తున్న దుండగులు**

**- నీటి సరఫరా నిలిచిపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితి**



**పెళ్లకూరు –సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో పంట పొలాలను లక్ష్యంగా చేసుకుని దొంగలు రెచ్చిపోతున్నారు. రాత్రివేళ రైతులు ఆదమ రిచిన సమయంలో అదును చూసి ట్రాన్స్ఫార్మర్లు, స్టార్టర్లు, రాగి వైర్లను దోచుకెళ్లడంతో రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండల పరిధిలోని పెళ్లకూరు, కొత్తూరు, స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాల్లో ఈ నెల 10వ తేదీన పంట పొలాల్లో దొంగలు పడి ఏకంగా 24 స్టార్టర్లను ఎత్తుకెళ్లారు. అలాగే బుధవారం అర్ధరాత్రి పాలచూరు పంచాయతీ జంగాలపల్లి గ్రామ పరిధిలోని పంట పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్‌ను పగలగొట్టి అందులోని రాగి వైర్లను దోచుకెళ్లిన ఘటన కలకలం రేపింది.ఇదే తరహాలో చిల్లకూరు, పెళ్లకూరు, కానూరు గ్రామాల్లో వ్యవసాయ మోటర్లు, స్టార్టర్లు, సర్వీస్ ట్రాన్స్ఫార్మర్లలోని రాగి వైర్లు వరుసగా దొంగత నానికి గురవుతున్నాయి. ఈ ఘటనలతో రైతులంతా లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారు.వరి పంట బిర్రు పొట్ట దశకు చేరుకున్న ఈ కీలక సమయంలో నీటి సరఫరా అందించే మోటర్లు దొంగల బారిన పడటంతో పంటలు ఎండిపో తాయేమోనన్న భయం రైతులను వెంటాడుతోంది. దొంగతనాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు బాధిత రైతులకు వెంటనే ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు అందేలా విద్యుత్ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు పలువురు రైతులు పెళ్లకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు చేశారు.

# నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూకబ్జాకు యత్నం...!

**- అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు**

**- నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూకబ్జాలు చేస్తే కటకటాలే అనంతపురం అర్బన్ డి.ఎస్.పి వి.శ్రీనివాసరావు**



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం:** నకిలీ డాక్యుమెంట్‌తో భూకబ్జాకు యత్నించిన నిందితులను అనంతపురం పోలీసులు అరెస్ట్ చేసీ ఈనెల 25వ తేదీ వరకు రిమాండ్‌కు తరలించారు. అనంతపురం ఒకటవ పట్టణ పోలీసులు, అర్బన్ డిఎస్పి తెలిపిన కథనం ప్రకారం.....అనంతపురంలోని శారదానగర్ పరిధిలో ఉంటున్న సుసర్ల కనకదుర్గ, సుసర్ల శ్రీలక్ష్మిలు అక్కాచెల్లెల్లు. వీరిద్దరూ 2024 నవంబర్ నెలలో కాకినాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరిలో సుసర్ల కనకదుర్గకు శారదానగర్ లో విలువైన ఇల్లు ఉంది. ఈ విషయం తెలుసుకున్న పాములపాటి అమర్నాథ్, ఆవుల సుబ్రమణ్యంలు సదరు విలువైన ఇంటిని కొట్టేయాలని పథకం పన్నారు. సంతకాలు ఫోర్జరీ చేసి మదింపులేని వీలునామాను బి.శంకుతల పేరున సుసర్ల కనకదుర్గ రాసి ఇచ్చినట్లు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. అనుకూలమైన వారిని సాక్షులుగా చేర్చి వారి సంతకాలు కూడా చేయించారు. సదరు ఫేక్ డాక్యుమెంట్ ద్వారా అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో శకుంతల నుండీ ఇ.శేఖర్ కు జిపిఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) చేయించారు. ఈతతంగమంతా అప్పటి అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ రమణరావు సూచనలతో పూర్తీ చేయించారు. ఆతర్వాత సదరు జిపిఏ రిజిస్టర్ డాక్యుమెంట్ల ద్వారా స్థానిక నగరపాలక సంస్థలో మ్యుటేషన్ కూడా చేయించారు. ఈ విషయం తెలుసుకున్న సుసర్ల కనకదుర్గ వారసులు సాయి మనోహర్ అనంతపురం ఒన్ టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో ఫోర్జరీ, చీటింగ్ , కుట్రకు సంబంధించిన సెక్షన్లు మరియు ఆ ఇంటి దగ్గర సిసికెమేరాల ధ్వంసం, విద్యుత్ మీటర్ లు పగులగొట్టడంపై కేసు క్రైమ్ నెంబర్ 359/25 గా నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనం తపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు పర్య వేక్షణలో స్థానిక మహిళా పోలీసు స్టేషన్ సి.ఐ వెంకటేశులు సమగ్ర విచారణ జరిపి ఈ ఐదుగుర్ని అరెస్టు చేసి ఈరోజు అనంతపురం ఏ జె ఎఫ్ సి ఎం కోర్టులో హాజరుపరచగా వారికి ఈనెల 25 వ తేదీ వరకు రిమాండ్ విధించారు. కోర్టు వారి ఉత్తర్వులు మేరకు వీరిని అనంతపురం జిల్లా జైలుకు తరలించారు. వీరిలో పాములపాటి అమర్నాథ్ పై ఇదివరకే ఈ తరహా 4 కేసులు ఉన్నాయి. కోర్టుల్లో విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇంకా కొంతమంది అరెస్ట్ కావలసి ఉంది. త్వరలో అరెస్టు చేయనున్నారు.

**నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూకబ్జాలు చేస్తే కటకటాలే : అనంతపురం అర్బన్ డి.ఎస్.పి వి.శ్రీనివాసరావు**

కబ్జాలకు పాల్పడటం, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి విలువైన ఆస్తులు కాజేయాలనుకుంటే చట్టం ఊరు కోదని... చట్టం తన పని తాను గట్టిగా పని చేస్తుందని అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. స్థానిక శారదానగర్‌లో చోటుచేసుకున్న విలువైన ఇంటికి సంబంధించి ఫోర్జరీ, నకిలీ డాక్యుమెంట్ల సృష్టి, చీటింగ్ మరియు కుట్ర కేసు అక్రమార్కులకు కనువిప్పు కావాలన్నారు. ఇటీవల ఆస్తులపై అక్రమంగా కన్నేసి, అసలు యజమానులు మరణించిన తర్వాత వారి పేర్లతో నకిలీ వీలునామాలు, ఫోర్జరీ సంతకాలు చేసి ఆస్తులను కబ్జా చేసేందుకు ప్రయత్నించే సంఘటనలపై దృష్టి సారించామన్నారు. ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.


**జిల్లా ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**

తమ ఆస్తులకు సంబంధించిన అసలు పత్రాలను సురక్షితంగా భద్రపరచుకోవాలన్నరు.కుటుంబ సభ్యుల మరణానంతరం వారసత్వ మార్పులు, మ్యుటేషన్లు అధికారికంగా, చట్టపరంగా వెంటనే నమోదు చేయించుకోవాలని అనుమానాస్పదంగా ఎవరైనా ఆస్తి పత్రాలు, జిపిఏలు, వీలునామాలు సృష్టిస్తున్నట్లు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కొరరు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లపై పూర్తి సమాచారం తెలుసుకుని జాగ్రత్తలు పాటించాలని ఆస్తులపై నకిలీ పత్రాలు సృష్టించడం, ఫోర్జరీ చేయడం, ప్రభుత్వ రికార్డుల్లో తప్పుడు ఎంట్రీలు చేయించడం వంటి నేరాలు భారతీయ శిక్షాస్మృతిలో తీవ్రమైన శిక్షార్హమైనవని డీఎస్పీ హెచ్చరించారు.ఇటువంటి నేరాలకు పాల్పడే వారెవరైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, సంబంధిత అధికారుల ప్రమేయం ఉన్నా విచారణలో బయటపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# స్వర్ణముఖిలో మళ్లీ
# అక్రమ ఇసుక రవాణా కలకలం

**- రైతు ఫిర్యాదుతో బయటపడిన దందా**

**- తాగునీరు, సాగునీటి భద్రతపై ఆందోళన**



**పెళ్లకూరు – సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా మళ్లీ జోరందుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. కప్పగుంట కండ్రిగ గ్రామ సమీపంలోని నది కాజువే వద్ద కొందరు ప్రభావశీలులు అధికారుల అడ్డుకట్టను లెక్కచేయకుండా రహస్యంగా ఇసుక తరలిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో అధికారుల సమక్షంలోనే నది నుంచి ఇసుక తవ్వకాలు సాగి, భారీగా లాభాలు ఆర్జించారనే విమర్శలు వినిపించాయి. అనంతరం అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో కొంతకాలం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడింది. అయితే ఇటీవలి కాలంలో మళ్లీ అదే పద్ధతిలో ఇసుక తరలింపు జరుగుతోందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, లోడింగ్ వాహనాల ద్వారా నది నుంచి ఇసుకను తరలిస్తున్నారని వారు చెబుతున్నారు. నది గర్భంలో అధికంగా ఇసుక తొలగిస్తే భూగర్భ జలాల మట్టం పడిపోవడంతో పాటు, రాబోయే ఎండాకాలంలో తాగునీరు, సాగునీటి కొరత తలెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక రైతు ఇసుక తరలింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సంబంధిత వ్యక్తికి ఫోన్‌లో ప్రశ్నించినట్లు సమాచారం. ప్రభుత్వం అనుమతించిన ఇసుక రీచ్‌ల నుంచి మాత్రమే తవ్వకాలు జరపాలని సూచించగా, ఆ వ్యక్తి దుర్భాషలాడినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై సదరు రైతు ఫోన్ సంభాషణను రికార్డు చేసి పెళ్లకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. నదీ పరిసరాల్లో అక్రమ ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, పంటలపై ప్రతికూల ప్రభావం పడుతోందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభావశీలుల అండదండలతోనే ఈ దందా కొనసాగుతోందని వారు ఆరోపిస్తూ, తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రైతుల ఆందోళనల నడుమ స్వర్ణముఖి నది పరిసరాల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# 10వ తరగతి, ఇంటర్మీడియట్
# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి..

**- పరీక్షల ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** త్వరలో జరగనున్న పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల ను పకడ్బందీగా నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించబడనున్న ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించి, పరీక్షలు సజావుగా, భద్రంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విద్యార్థులు ఉదయం 8.30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ ద్వారా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య బృందాలు సిద్ధంగా ఉండాలని, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, అలాగే 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఇతరులకు మొబైల్ ఫోన్లు నిషేధమని స్పష్టం చేస్తూ, సున్నితమైన పరీక్ష కేంద్రాలను తానే స్వయంగా సందర్శిస్తానని తెలిపారు. అదేవిధంగా, అన్ని శాఖల్లో ప్రజా సేవలపై మరింత సంతృప్తి సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రేషన్, విద్యుత్, పాఠశాల విద్య--మధ్యాహ్న భోజన పథకం, కాలేజీ విద్య, కాలుష్య నియంత్రణ, గృహ నిర్మాణం (హౌసింగ్), గనుల శాఖల సేవల్లో నాణ్యత, పారదర్శకత, వేగవంతమైన ఫిర్యాదు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి సానుకూల ప్రజాభిప్రాయం పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు, తల్లి దండ్రులు, ప్రజలు అధికారులు జారీ చేసే సూచనలు, మార్గదర్శకాలను పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )